# పోట్రవుతు



బజాట్లకెల్లి దవ్వదవ్వ నడుత్తండు గొట్టం కొండయ్య. ఎనుకకెల్లి నర్సింలు ఉరికచ్చినట్టు నడ్సినా అందుతలేడు. ఇంకింత జెప్పజెప్ప నడ్సి కొండయ్య దగ్గెరికచ్చిండు నర్సింలు.

"ఏం నడ్సుడది కొండయ్య పటేలా? నీ కందులుగాల...! గంతే గిర్తంగ నడువవడ్తివి... మొసరావట్టె... గిదేమన్న నడుకేనా? నీ నడకే గిట్లుంటె ఉరుకుడెట్లుండాలె?" అన్నడు మొసకొట్టుకుంట.

"అబ్బో! షానిగ మాట్లాడవడ్తివేందిరో నర్సింలు. నేనేమన్న పభోజనానికి పోతన్ననుకుంటున్నవా పెండ్లి నడుక నడ్సుటానికి? కచ్చీరు కాడికి పోతన్న- నీకేంది? తీరిపారున్నవు... పనా? పాటా?" అన్నడు దవ్వదవ్వ నడ్సుకుంటనే.

"ఎపో... ఏం నడ్సుడట్లాగు... కొంచెం మెల్లెగ నడ్వలేవు. పురాగ ఆగుతనే లేనట్టున్నవేంది? ఏమన్నంటె పనాపాటా అనవడ్తవి... నాకేమొ పన్లేదు కని నీకేమొ బాగ పనుందా? ఆగనన్నాగడే గూనిపోసి మొగడే అన్నట్టు సెయ్యవడ్తవేంది?"

నడక కొంచెమంత తగ్గించిండు కొండయ్య. "నాకు గన్నపెట్టె దొరికిందని ఆగుతలేను కదార? నీది బాగ కట్టమైన పనార నర్సింలు? నువ్వు నీరటికానివి గద...! చెర్ల నీల్లు పొలాలకు పారిత్తయిపాయె. అయినా అవ్వి పారుతేంది? పారకుంటేంది?చేను కాడున్న పాలేరోదన్నట్టు నీ సందం బిందెమీద పిట్టలాకుంటయిపాయె గద" అన్నాడు.

"అబ్బ... నవ్వుకుంట నవ్వుకుంటనే నన్ను పెద్ద దెబ్బే కొడ్తివి. నేను గసోంటోన్నా పటేల...! నేను పారిచ్చేటియి చెర్లనీల్లు నిజమే... కని ఎవ్వల పొలమన్న పారకుంటె ఊకుంటరా చెప్పు...? కాల్లన్ని తస్స తస్సగాంగ ఎప్పుడు నీల్లల్లనే తిరుగుడా నా పని?కాల్వల పొంటి తిరుగుతాంటె కాల్లనిండ ముండ్లుగుడ్చె. రాయిరప్ప గుచ్చె...గిన్ని జేత్తాంటె నాకేపాటి కొలుత్తాంద్రు...? మల్ల నాకే పని లేదనవడ్తివి...!"

కథ

నిష్టూరంగన్నడు నర్సింలు.

"ఏదో అట్ల పరాశానికంటి... పన్జెయ్యకుంటె మనకు కడుపెట్ల నిండుతది? మనమేమన్న దొరలమా?" అని "వయ్య... వయ్య" అని మొత్తుకుంట ఆగిండు కొండయ్య.

"నీ కురుకుడే కని నడ్సుడు తెలువకపాయె. పెద్దనేలుకు పోట్రవుతు తలిగింది గద... రక్తం కారవట్టె... కొంచెం చూసుకుంట నడువే అంటె ఏదో ఎత్తిపెయినట్టు ఉరుకవడ్తివి. పోట్రవుతులు తలిగిచ్చుకునుడెందుకు? వయ్యవయ్యని మొత్తుకునుడెందుకు...?" అని కొండయ్య పక్కన కూసున్నడు నర్సింలు.

## కాలువ మల్లయ్య

"తలుగుతె తలిగె పట్లేవు... గిదేమన్న బిసాయిదా? ఎన్ని పోట్రాల్లు తలుగలేదిది వరకు...? ఇంత నల్లారం పిండి వడితె అదే పోతది." అని నెత్తిమీది నుంచి రుమాలు తీసిండు కొండయ్య. దానికొసను చింపి పెద్దనేలుకు కడ్తండు...

"అట్లాగు...!నల్లారం దొరుకుద్దేమొ తెత్త..."

"గిక్కడేడ దొరుకుద్దిరా నల్లారం? మును పంటె ఎక్కడవడితక్కడ దొరికేది... గిప్పుడు ఊరవుతలికి పొయ్యి వెతుకాలె...!" అని పేగుతోని కట్టుగట్టి రుమాలు చుట్టుకున్నడు కొండయ్య.

లేచి నిల్చున్నరిద్దరు.

"సరెగని ఎటో పోతున్నవేంది...?"

"ఇంకెటు పోత కచ్చీరు కాడికి"

"కచ్చీరు కాడికెందుకే...?"

"ఏందో తెలువనట్టు మాట్లాడవడ్తివేందిరో...? ఎవుసాయం గురించి చెప్పే సార్లచ్చింద్రు. రైతులందర్ని రమ్మన్నరు. రాత్తిరి ఊరుసాటింపు జేసింది వినలేదా?"

"నేనిన్లేదే...! ఇంటికచ్చేవారకే బాగ రాత్తిరయింది. ఎందుకు చాటింపు జేసింద్రూరు?"

"గిద్దెలువదార నర్సింలు నీకు...? మన పొలంల ఏం పంటలు పండించన్నో చెప్పుతరట. మన చేండ్ల ఏ విత్తునమెయ్యన్నో చెప్పుతరట..."

గా మాటలకు నోరు తెర్సిండు నర్సింలు.

"గిదేం ఇసిత్రమే. మన భూమిలేం పండుతదో మనకు తెలువదా? మంచి విత్తనాలు గిట్ల ఇత్తె గా సంగతివేరు గని గివ్వే పండించాలంటెట్ల? ఓ దిక్కు పండించిన పంటకు ధరత్తలేదని మొత్తుకుంటాంటె గా సంగతి మాట్లాడరు గని గిదోటా? గిట్లుంటాదె...?"

"గిట్లుంటదా అంటె ఉండనే వట్టెమరి. బలువుకానిది రాజ్జెం నడుత్తంది గద...!"

"ఇగో పటేల... గిదంతేందో నాకైతె తెలుత్తలేదు. రోజురోజుకు పిల్లికి పిడిసెయ్యనోల్లెక్కువైతంద్రు. ఇషపాతుకాలు పెరుగుతన్నయి. దేశాని కన్నంబెట్టే రైతులే ఆత్మహత్యలు చేసుకోవట్టి... ఇగ బరుకతేడుంటది పటేలా...? ఎవ్వల చేండ్లల్లకు పెయినా ఎట్లుండేది? ఇప్పుడు గెట్టు మీద గూడ అడుగువెట్టనిత్తలేరు..."

"ఇగ గా మాటిడిసి పెట్టు. వరుకు కాయిదాలల్ల నీల్లు వోసుకోనచ్చి రెండ్రూపాయలకు సారెడు నీళ్ళమ్మ వట్టిరి. గింతకంటె దురుదెష్టకాల ముంటదా చెప్పు...? అవ్వయ్యలే పోరగాండ్లకు సేదయితున్నరంటె ఇగ సెప్పటానికేముంటది...? ఇంక మనూల్లెదాక రాలేదు కని సాతగాని ముసలోల్లను కొంచవొయ్యి ముసలోల్లుండే ఇండ్లల్ల ఏత్తంద్రట... గింతకంటె నాశినగాలమేముంటదో సెప్పు...?"

"అవు పటేలా? ఒక్కొక్క సంగతి వింటుంటె అంతెట్లనో అనిపిత్తంది. నువ్వు కచ్చీరు

కాడికిపో... నేను పొలం దిక్కు పోతున్న... గా పోట్రవుతు దెబ్బనైతె మరిసుండకు... ఇంతంత నల్లారమేసి కట్టు...లేకుంటె గా సూదులిచ్చె పోరనికన్న సూపెట్టు..." అంటూ పొలాల దిక్కు పొయ్యే తొవ్వ దిక్కెల్లి పోతండు నర్సింలు.

"మంచిది గట్లనే సేత్తరా నర్సింలు..." అన్నడు కొండయ్య.

తనండ్ల తాను గులుక్కుంట కచ్చీరు దిక్కు నడుత్తండు. కొంచెం సేపట్లనే కచ్చీరు కాడికి చేరుకున్నడు. గక్కడ సానమందే ఉన్నరు. అందరు ఎవుసం జేసెటోల్లే... కాపుదనపోల్లే... నలుగురు మనుషులు ఎవుసం గురించి చెప్పే ఆపీసర్లున్నరు. వచ్చినోల్లంత ఒగలతో నొగలు మాట్లాడుకుంటున్నరు. తెల్లబట్టలోల్లు ఏం జెప్పుతరో అని ఎదురు సూత్తండ్రు.

గింతల్నే ఒగయినె లేచి చెప్పుడు మొదలు వెట్టిండు.

"మనం అన్ని రంగాలల్ల మస్తు అభివృద్ధి చెందుతున్నం. ఎవుసాయ రంగంల కూడ అభివృద్ధి చెందాలె... అన్ని పోటీ పెరిగినట్టె గిండ్లగూడ పోటీ పెరిగింది. గందుకే మన పంటలు విదేశాలల్ల పండే పంటలతోని పోటీ పడెటట్టు మంచిగుండాలె. వాళ్ళు తక్కువ రేటుకు ఎక్కువ నాణ్యతున్న బియ్యమిత్తండ్రు. గవ్వన్ని మన దేశంల కత్తున్నయి. మరి గంత కంటె మంచి బియ్యం పండించకుంటె మన పంటనెవ్వలు తింటరో సెప్పుండ్రి. గందు కోసం మీరంత, నాణ్యతగల సన్న బియ్యం పండించాలె. ఇదువరకు పండిస్తున్న వడ్లు పండిస్తె బతుకుడు కష్టం. గీ సంగతుల్ని మన నాయకులు చాలసార్లు చెప్పిండ్రు..."

చెప్పుతునే ఉన్నడా అధికారి-

గా మాటలు వింటున్న రైతుల నెత్తుల మీద పిడుగులు పడ్డట్టే ఐతంది. కొందరికైతె గిదంతేదో తెలుత్తలేదు. భూములున్న తీరును బట్టి, నీటివసతిని బట్టి, అక్కడక్కడి అవుసరాలను బట్టి పంటలు పండిస్తరుగని గివ్వే పండించాలంటెట్లనో గాల్లకు సముజయితలేదు. ఒసారి పెద్దమంత్రి టీవీల దబాయించుకుంటున్న మాటలు యాదికచ్చినయి కొండయ్యకు.

"ఇగో... గిసోంటి దొడ్డు బియ్యం పండిత్తె విదేశాలకు పంపియ్యలేం... వేరే రాష్ట్రాలకు గూడ పంపియ్యలేం. కూలి కింద కిత్తామన్న ఎవ్వలు తీసుకోరు... ఇవెందుకన్నట్టు...?"

గా పెద్దమంత్రిసారుతోనేం మాట్లాడన్నో అరుతంగాక రైతు నోరు మూసుకున్నడు. గా మాటలే అటూ ఇటూగా గీల్లు మాట్లాడుడు యాదికచ్చింది కొండయ్యకు.

అయినెకు గాల్లు చెప్పేమాటలు గందరగోళంగున్నయి... "తను చిన్నప్పటికెల్లి ఎవుసమే సేతున్నడు. పంటలు పండిత్తున్నడు. బట్ట పొట్టకో తీరుగ బతుకుతున్నడు. కని గిట్ల రైతులాత్మహత్యలు చేసుకునుడు చూల్లేదు తను. తమకున్న భూముల్ల మిరాల మెతుకులసోంటి బియ్యం పండమంటె పండుతయనా? జీలు భూముల్ల వానకాలంల జల వచ్చేది. గాజీలుకు నల్లవడ్లు అలికెటోల్లు...గా నల్లవడ్లు మందు తీరుగ పనిచేసేటయి- జెర మచ్చినా, ఏ రోగమచ్చినా, బాలెంత రాలయి

"గాల్లకు పంటల భీమా ఉంది. లక్షలల్ల సబ్సిడీలున్నయి. కరెంటు, నీళ్ళ సమస్యలు లెవ్వు. భూములు గూడ మా ఊరి రాళ్ళ భూముల సోంటియి గావు. గివ్వెవ్వి సూడకుంట గీ భూములల్లగా తీరు పంటలు పండించుమంటెట్ల సారు? రైతు పంట ధర నిర్ణయించెటోల్లు కరెంటును తక్కువ ధర కిచ్చుటానికేడిస్తిరి. ఏం జెయ్యిమంటరు సారు మరి..."

నా నల్లవడ్ల బియ్యపన్నం పత్యానికి తినెటోల్లు... పెండ్లి బీటి వడ్లు అలుకుడు జేసి పండిచ్చేది- రైతులందరు గవ్వే తినెటోల్లు. అన్నం తియ్యగ మంచిగుండేది. నల్లవడ్లన్నం వాతానికి గూడ పనిజేసేది. ఇంకా లుచ్చులు, పొట్టి బందర్లు, కిచిడీలు.... గిట్ల ఎన్నో తీర్ల వడ్లు పండిచ్చెటోల్లు... మోటు కష్టం జేసెటోల్లు కొంచెమంత దొడ్డువడ్లు బియ్యం తినెటోల్లు... సన్నబియ్యం దింటె నాలుగు సుట్లు నాగలి దున్నేవారకే మనయిపోదా? మరందరికి సన్నబియ్యమే పండించుమంటెట్ల...? గీ భూముల్లో పండద్దా?"

ఆలోసించుతనే ఉన్నడు కొండయ్య.

అధికార్లు ఏదేదో సెప్పుతనే ఉన్నరు.

"సారూ...? గక్కడెక్కనో పండినసోంటి బియ్యం గిక్కడ పండించుమంటెట్ల...? మరి గక్కడి భూముల తీరుగనే గిక్కడి భూములున్నయా? గక్కడ మనుషుల తీరుగనే గిక్కడి మనుషులున్నరా..??" అన్నాడు రాజవీరు.

గా మాటలిని అధికారి మాట్లాడుడాపిండు. రాజవీరు మాటల్లోని రైతులకు ధైర్యమచ్చింది.

అధికార్లు ఒగల మొగమొగలు చూసుకోవట్టిండ్రు.

కొంచెమాగినంక ఒగయినె గిట్లన్నడు.

"రైతులు గిట్ల మాట్లాడ్తేమన్నట్టు? మేం మీ మంచి గురించే చెప్పుతన్నం- మంచి పంట బాగ పండితె బాగ పైసలత్తయి... మీరు పైకత్తరు... గా ఆస్ట్రేలియాల, చైనాల, అమెరికాల మంచి బియ్యం తక్కువ ధరకు వచ్చెటట్టు పండిత్తండ్రుగద...! అవ్వి గిక్కడి కొస్తున్నయి గద! మరిగ మన బియ్యమెవ్వలు కొంటారు?"

"సారూ...! గవ్వి గంత తక్కో ధరకెందుకు దొరుకుతున్నయో ఎరికేనా?" అన్నడో పడుసు పోరడు. గా మాటలకు పరేషానయిండ్రు అధికార్లు.

"గా సంగతులన్ని మాకే మెరుక...?'

"నేం జెప్పన్నా సారు మరి? గాల్లకు పంటల భీమా ఉంది. లక్షలల్ల సబ్సిడీలున్నయి. కరెంటు, నీళ్ళ సమస్యలు లెవ్వు. భూములు గూడ మా ఊరి రాళ్ళభూముల సోంటియి గావు. గివ్వెవ్వి సూడకుంట గీ భూములల్లగా తీరు పంటలు పండించుమంటెట్ల సారు? రైతు పంట ధర నిర్ణయించెటోల్లు కరెంటును తక్కువ ధర కిచ్చుటానికేడ్తిరి. ఏం జెయ్యిమంటరు సారు మరి..." అన్నడు రమేష్. పట్నంల సదువుతండు. అతడు ఆ ఊరి రైతు కొడుకు.

ఆ మాటలు నిజమేననిపిస్తున్నా అధికార్లు పైనున్న సార్లు చెప్పింది చేసుటానికే నిర్ణయించుకున్నరు.

"మరి గా బియ్యం ముందు గివ్వెట్ల నిలుత్తయి?"

"వాటితోని మనకేం పనిసారు... మన బియ్యం మనకున్నయిగద... మన భూములల్ల



పండే రకరకాల బియ్యముండంగ గవ్వీటి జోలెందుకు? గవ్వి గిక్కడికి రానియ్యమంటేం బోతుంది?"

రమేష్ భేష్‌గ మాట్లాడిండనుకుంటుండ్రు రైతులు. రమేష్ మీద చెయ్యేసి మెచ్చుకున్నడు కొండయ్య పటేలు.

అధికార్లకేం మాట్లాడన్నో తెలుత్తలేదు.

ఇగ కొండయ్య పటేలందుకున్నడు.

"సార్లూ...! మీరంత బాగ సదువుకున్నోల్లు. మాకు సాన సంగతులరుతమే కావు. మోటుగాల్లం- అరువసాకిరి చేసుకుంట బతికెటోల్లం. పనిదప్ప మాకేం తెలువది. ఆర్నెల్లు మట్లెమన్నయి పనిజేత్తె ఒక్క పంటత్తది సారు... మరి గా పంట ధరేమొ మా సేతుల లేకపాయె... మీరిచ్చే ధర మాకు కూలిమంద మన్న గాదు- వడ్ల ధరకున్ను బియ్యం ధరకెంత తేడా ఉంటదో సూడుండ్రి సారు. మరి గిండ్ల ఎవ్వల బతికినట్టయితంది? ఇగ దేశానికే అన్నంబెట్టే రైతు ఆత్మహత్య చేసుకోడా సార్? గిట్లయి తెట్ల? ఇప్పటికే మా బతుకు లాగమాగమైపోతున్నయంటె గాల్లెవ్వలో పండిచ్చినట్టు పంటలు పండించు మనవడ్తిరి. గిదెట్ల వీలైతది సారు? మన పంటలే వద్దంటెట్ల సారు?" అన్నడు.

గా మాటలకందరు నోల్లు తెరిచిండ్రు. అధికార్ల కామాటలు మింగుడుపడుత లెవ్వు. కొండయ్య మాటలతోని వెంకటికి ఉత్సాహమచ్చింది.

"సారూ...! గా నాగపూర్ల సంత్రాలు బాగ పండుతయి. మన దగ్గెర మిరుపకాయలు బాగ పండుతయి... మరి గక్కడియి గిక్కడ, గిక్కడియి గక్కడ పండాలంటె పండుతయా సారు...? ఒంగోలు ఎడ్లోలె కరీంనగరం ఎడ్లుండు మంటుంటయా? హైదరాబాదుకు సముద్రం రమ్మంటస్తదా? బంగనపల్లి మామిడిపండ్లు చైనాల పండుమంటె పండుతయా? అమెరికాల చల్లగున్నట్టు గిక్కడుండమంటె ఉంటదా? గిక్కడ వేరే దేశపోల్ల తీరుగ తెల్లగ పుట్టుమంటె పుడ్త రా? సారూ? ఎక్కడి సంగతులక్కడియేనని మీకు తెల్వదా? అందరు గిట్లనే ఉండాలె... గివ్వే పండియ్యాలె...గివ్వే తినాలంటె ఎట్ల గలుత్తది... దొడ్డుయి, సన్నవుయి, జొన్నలు,మక్కలు అరొక్క తీరు పంటలు పండించాలెగని గాల్లెవ్వల తీరుగనే పండించుమంటెట్ల? ఎటువంటి భూమిల అటువంటి పంట పండుతది...ఎవ్వల తీరుగాల్లుంటరుగని ఒగల తీరుగొగలుండుమంటెట్ల. పోనియ్...వాళ్ళనే మన పంటలు పండించుమన్లేరు..." అన్నడు. అధికార్లకు చెమటలస్తున్నయి.

"ఎకురం, రెండెకురాల భూముల్లోని చిన్న చిన్న ఎవుసాలు జేసుకుంట అట్లనో ఇట్లనో బతుకుతండు రైతు. మరి గవ్వన్ని ఒక్కల పాలుజేసి గదేందో కార్పొరేట్ ఎవుసాలనవడ్తరి. మరి గీ చిన్న ఎవుసదార్లంత ఏంగావాలె సారు? ఆ యింత భూమి పోగొట్టుకోని పాలేర్లుండుమంటరా? గట్లయితనే ఉందను కోండ్రి. పంటల సంగతి గిట్లన వడ్తిరి. ధరలం జూత్తె గట్లుండె... భూముల సంగతి గిట్లుండె... ఇగెట్ల బతుకుడు సారు? గిదేమన్న రైతు బతికే కాలమేనా? పనిజేసిటోడు బతికే కాలమేనా?" అన్నడు రమేష్.

తెగిన బొక్కెన నూతిల్దాకని తలో మాటన వట్టిండ్రు. దస్తీలు తీసి మొకాల మీది చెమటలు తుడ్సుకుంటున్న రధికార్లు.

ఈ చుట్టుపక్కలూల్లల్ల ఐదుగురు రైతులు పైకెల్లి పెయిండ్రు. ఇంకెంతమంది పోతరో తెలువది. మా భూములెసోంటియో, నీల్లు, కరెంటు, విత్తనాల సంగతి సూడకుండ మా పంటలను వద్దని గవ్వెవ్వో పంటలు పండించుమంటున్నరు. మనం తినే వస్తువులు గూడ వేరే దేశాల నుంచి తేవాలంటున్నరు. తెస్తండ్రు. మరి మేం పండించే పంటలేం గావాలె సారు.

సాంచేపే బైస్ జరిగింది.

"రైతులు గిట్ల మాట్లాడ్తేమన్నట్టు? మీ వెనుకెవ్వలున్నరు? గవర్నమెంటేం జేసినా మీ మంచి కోసమే కద జేసేది. నాణ్యమైన పంటలు పండిత్తె విదేశాలకు ఎగుమతి జెయ్యచ్చు. ధనవంతులు గావచ్చు. గివ్వన్నెందుకాలోసించరు? మీరు పైకి రావల్నని మేం జూస్తుంటె మీరు గిట్ల మాట్లాడ్తరేంది? మేమేం జసనా మీకోసమే కదా...!" అన్నడు అధికారి.

"నిజమే సారు. మీరేం జేసినా మా కోసమే... మేం పైకి పోవటానికే... గందుకే రైతులు పైకి పోతున్నరు సారు. ఈ చుట్టుపక్కలూల్లల్ల ఐదుగురు రైతులు పైకెల్లి పెయిండ్రు. ఇంకెంతమంది పోతరో తెలువది. మా భూములెసోంటియో, నీల్లు, కరెంటు, విత్తనాల సంగతి సూడకుండ మా పంటలను వద్దని గవ్వెవ్వో పంటలు పండించుమంటున్నరు. మనం తినే వస్తువులు గూడ వేరే దేశాల నుంచి తేవాలంటున్నరు. తెస్తండ్రు. మరి మేం పండించే పంటలేం గావాలె సారు. గిట్లయితె పైకి పోరా సారు... గిదేననుకుంట పైకి



పోవుడంటె" అన్నడు కొండయ్య.

గా మాటలకు మస్తు కోపానికచ్చిండ్రు అధికార్లు.

"మీ మంచికోసమే మేం జెప్పుతంటె మీరేదేదో మాట్లాడ్తండ్రు. మీకేం జెప్పినా గురుత్వం లేదు. ఎప్పటి తీరుగనే గా చెత్తవడ్లు, జొన్నలు, గవ్వే పండిత్తె వాట్నెవ్వలు కొనరు. తినరు. మేం చెప్పింది వినకుంటె మీరే నష్టపోతరు..."

తాము చెప్పిన పంటలే పండించాలెనని ఖచ్చితంగా చెప్పిండధికారి. అట్ల చెయ్యకుంటె జరిగే నష్టాల గురించి కూడ చెప్పిండ్రు. గా మాటలిని రైతులంత ఎక్కడోల్లక్కడికెల్లిపోతండ్రు.

తలుకాయ వంచుకోని ఇంటిమొకాన నడుత్తండు కొండయ్య. కచ్చీరు కాడి కంగతులన్ని యాజ్జేసుకుంటుండు.

పగటాల్ల దాటింది. మూడు బజార్ల కాడికచ్చిండు కొండయ్య. పొలం కాన్నుంచి తిరిగత్తున్న నర్సింలు కల్సిండు కొండయ్యకు.

"గింత సేపట్రాక మాట్లాడుకుంటనే ఉన్నరా పటేల...! ఆల్లేం జెప్పిండ్రు మరి?" అన్నడు నర్సింలు.

"ఏం జెప్పుతరు? మనం పండించే పంటలు మోటుయట. గా తెల్లోల్లు తినేటి పంటలు పండియ్యాన్నట. గాల్లెట్ల జేత్తె మనం గట్ల జెయ్యార్నట..."

"గదంతెందుకే కొండన్న... ఇగ గీ నల్లోల్లనందర్ని లేకుంట జేత్తె ఓ పనయి పోతది గద...!"

"ఆ... ఆ... గదే అయ్యేటట్టున్నది. మన పంటలద్దు... మన వస్తువులద్దు... మన తిండ్లద్దు... మన ఆచార వ్యవహారాలెవ్వద్దు. మన బట్టలు గూడద్దు. గివ్వన్నేం జెప్పుతన్నయి మరి...?"

"అవునే ఇదంత జూత్తంటె వడ్లపెరుగు కలిపి తినుమన్నట్టు, చెవ్వుల బొడిగె రాయి పెట్టొత్తినట్టుంది. సరెగని పోట్రవుతు దెబ్బెట్లుంది? నల్లారం దొరికిందా?"

నర్సింలు మాటలకు విషాదంగ నవ్విండు కొండయ్య. "గీ పోట్రవుతు దేముందిరా నర్సింలు? గిసోంటి యెన్నో తలిగినయి... గిది ఇయ్యాల్ల గాకుంటె రేపు మగ్గుతది...! కని గీ గుండెకు తలుగుతున్న పోట్రవుతుల నొప్పెట్ల తగ్గిచ్చుడురా...? మన సోంటోల్ల ఎవుసాలు మూలకు వడుటానికి పోట్రవుతుల మీన పోట్రవుతులు తలుగుతన్నయి. ఎవుసదారుడు కుప్పగూలు తెట్లరా? ఎన్ని పోట్రవుతులని...? గీ దెబ్బలను తట్టుకునుడెట్లనో తెలుత్తలేదు. గిన్నిటికి మందేది? గివ్వీటికెంత నల్లారం గావాలె...? ఓ దిక్కేమొ నల్లారమే లేకుండ చెయ్యవట్టిరి..." అన్నడు కొండయ్య. ఆ రైతుబిడ్డ కంఠం జీరబోయింది. ఇద్దరి మనసులు బరువైనయి.

ఎవ్వలింటికాల్లు పొయ్యే తొవ్వచ్చేదాక నర్సింలేం మాట్లాడలేదు.

"గీ పోట్రవుతు దెబ్బలకు మందు మన 'నల్లారం' బాగ పండిచ్చుడే పటేల...!" అనుకుంటెల్లిపోతండు నర్సింలు.

తొవ్వలట్లనే తీరిపోయి నిల్చున్నడు కొండయ్య.

"అవు... మన నల్లారం మనం వాడాలె..."

తనండ్ల తాననుకుంట ఇంటిమొకాన నడుత్తండు.